# ప్లానింగ్ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వహించాలి

**జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్**



**సిరిపురం, ఆగస్టు 13 (ప్రభన్యూస్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పట్టణ ప్రణాళికా విభాగం వార్డు ప్లానింగ్ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్ ఎరీనా లో పట్టణ ప్లానింగ్ విభాగపు అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వున్న భవన నిర్మాణాల అనుమతుల మంజూరు, అనధికార కట్టడాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, ప్రజా ఫిర్యాదుల విషయమై ప్రజల నుండి అధిక శాతం పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించినవే వస్తున్నాయన్నారు. ఈ విషయమై ఎ.పి.డి.పి.ఎం.ఎస్. ఆన్లైన్ పోర్టల్ లో బిల్డింగ్ అనుమతులకు సంబంధించి ఎక్కువ రోజులు చర్యలు చేపట్టక పోవడంపై వార్డు ప్లానింగ్ కార్యదర్శుల విధులు బాధ్యతారహితంగా కనిపిస్తున్నారని పలువురు కార్యదర్శులపై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డింగ్ నిర్మాణాల అనుమతుల మంజూరుపై వెంటనే చర్యలు చేపట్టడం, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం, అనధికార నిర్మాణాలను నిలువరించడం, ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించే దిశగా ప్లానింగ్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ ఆదేశించారు. అనంతరం కమీషనర్ సూచనలను తూచా తప్పకుండా పాటించే విధంగా పట్టణ ప్రణాలికా విభాగాన్ని బలోపేతం చేస్తామని కమీషనర్ కు ఆయన తెలిపారు.ఈ సమీక్షలో సిటి ప్లానర్ మహాలక్ష్మి దొర, డిసిపిలు కె.పద్మజ, రామలింగేశ్వర రెడ్డి, దవళ శ్రీనివాసరావు, ఎసిపిలు, టిపిఒలు, టిపిఎస్ లు, టిపిబిఒలు, ఆర్ఎఫ్ఒ హనుమంతరావు, టౌన్ సర్వేయర్లు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక వాడలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ



**మల్కాపురం, ఆగష్టు 13, ప్రభాన్యూస్.** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగ్ యాత్రలో భాగంగా మంగళవారం విశాఖ పశ్చిమ నియోజ కవర్గం పారిశ్రామిక ప్రాంతంలో జాతీయ జెండాలతో కూటమి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జింకు గేటు వద్ద జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. జింకు గేటు దగ్గర నుండి ప్రారంభమైన ర్యాలీ హిమాచల్ నగర్ టిడిపి కార్యాలయం మీదుగా మల్కాపురం చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఇప్పటిదాకా పంచాయతీకి 100 రూపాయలు మేజర్ పంచాయతీకి 250 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులు కింద ఇచ్చేదని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవ్వగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీకి 10000, మేజర్ పంచాయతీకి 25000 చొప్పున ఇవ్వడం శుభదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమం బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించగా బిజెపి వెస్ట్ కన్వీనర్ దాడి పురుషోత్తము, రమేష్, ములగాడ మండల అధ్యక్షులు కవులూరి గురుమూర్తి పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
బి.సి. రోడ్డు బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 7981367793.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది. 23-08-2024 శుక్రవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బి.సి. రోడ్డు బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైనసూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 212016540003667 | పొట్టి వనిత, డోర్ నెం. 21-57-14, సిద్దేశ్వరం, పెదగంట్యాడ, విశాఖపట్నం | 11.5 గ్రాములు |
| 674406540005278 | టి శ్రీనివాసరావు, డోర్ నెం. 17-29-5/1, పిట్టవానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం | 7.30 గ్రాములు |
| 674406540005263 | కె దివ్య శ్రీ, డోర్ నెం. 1-604, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. | 51.5 గ్రాములు |
| 212016540003528 | కె అంజలి, డోర్ నెం. 15-2-93, గంగవరం, విశాఖపట్నం. | 13.5 గ్రాములు |
| 212016540002836 | యు.వి. నాగేశ్వరరావు, డోర్ నెం. 12-47-22, ఇందిరా కాలనీ, కొత్త గాజువాక | 67 గ్రాములు |
| 212016540002887 | యు.వి. నాగేశ్వరరావు, డోర్ నెం. 12-47-22, ఇందిరా కాలనీ, కొత్త గాజువాక | 30.6 గ్రాములు |
| 212016540003143 | యు.వి. నాగేశ్వరరావు, డోర్ నెం. 12-47-22, ఇందిరా కాలనీ, కొత్త గాజువాక | 123 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు **23-08-2024** తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.25,000/- ధరావత్తు సొమ్మును "బి.సి. రోడ్డు బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 14-08-2024 సం/- బ్రాంచ్ మేనేజర్



**ARRIVAL NOTICE**
**M.V. SWARAJ DWEEP**

Expected arrival at Vizag port : 20TH AUGUST. 2024
Expected sailing date : 22ND AUGUST. 2024
Tickets will be sold from 16TH AUGUST 2024 to 21ST AUGUST 2024.
Timings: From 0900hrs. to 1700hrs.

**EMBARKATION NOTICE**
**M.V. SWARAJ DWEEP**

**M.V. SWARAJ DWEEP** is expected to sail for Port Blair from Vizag on 22.08.2024.
**Embarkation of passengers** on 22.08.2024 will be as follows :-
**BUNK/CABIN CLASS:** From **0600**hrs. to **0900**hrs.
Kindly note, passengers found without valid tickets are liable for heavy penality/fine. Also kindly note, suitable reward will be considered if any one brings to our/C.I.S.F. on duty immediate attention of any person indulging in mal-practice/black-marketing of tickets.
**Tickets will be issued** at below mentioned address during office hours.

Andaman Nicobar Bhavan, Narasimha Nagar, near Rythu Bazar, Akkayyapalem, Visakhapatnam-530024
Cable:SHIPINDIA Phone : 0891-2565597, 2565584



**CHANGE OF NAME**

I, **A. JAGADESWARI** spouse of Service No : **JC-441248M** Rank : **Sub**, Name : **ALLA SOMESWARA RAO**, Unit : 9 Madras (Travancore) residents of Veduruparthi Village & Post Office, Kasimkota - Mandal, Visakhapatnam - Dist., Andhra Pradesh have changed my name from **A JAGADESWARI** to **ALLA JAGADEESWARI** vide affidavit No. **HF0013763901**, dated 12th August, 2024 before the Notary Public (Govt of Andhra Pradesh )



**CHANGE OF NAME**

I. **PUPPALA RAJESH** (New Name) S/o Puppala Veera Venkata Satya Ramarao, Previously Called **PUPPALA RAJESH RAMA RAO** (Old Name) Resident Of Plot No:97, LIG D/No:4-53-3, Sri Lakshmi Villa, Lawsons bay Colony, Visakhapatnam-530017. Now Changed My Name From **PUPPALA RAJESH RAMA RAO** (Old Name) To **PUPPALA RAJESH** (New Name) Hence Forth I will be Called as **PUPPALA RAJESH** (New Name) For All Purposes.



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **28.08.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఇండోర్ | 101042516252 | జనపాల ఆర్.లక్ష్మి | కేరాఫ్ జనపాల భార్గవ్ | 65 5 409 ఎంఐజి2, బి2, మల్కాపురం, గొల్లలపాలెం, ఇండియా క్యాష్ ఎటిఎం ఎదుట, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530011 | 06/06/2023 | 37132.83 |

**వేలం తేది : 28.08.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**



**బహిరంగ ప్రకటన**

నా క్లైయింట్ శ్రీ మొగ్గా ఈశ్వరరావు గారు మేనేజింగ్ పార్ట్ నర్ శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ డోర్ నెంబర్ 13-7/5/10, శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ప్రక్కన, రత్నగిరి నగర్, సుజాతనగర్, పెందుర్తి, విశాఖపట్నం- వారు తెలిపిన వివరాలు ప్రకారం క్రింది పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని 1) శ్రీ గొర్లి అప్పారావు తండ్రి సింహాచలం(2) శ్రీ గొర్లి శివరావు తండ్రి సింహాచలం (3) శ్రీ గొర్లి నాగేశ్వరరావు తండ్రి సింహాచలం(4) శ్రీ గొర్లి వెంకట్రావు తండ్రి సింహాచలం (5) శ్రీమతి గొర్లి సూర్యకాంతం భర్త( లేట్) మల్లు నాయుడు (6) శ్రీ గొర్లి శ్రీనివాసరావు తండ్రి తాత (7) శ్రీమతి గొర్లి సుందరి భర్త ( లేట్) చిన్నారావు (8) శ్రీమతి గొర్లి చెల్లయమ్మ భర్త (లేట్) సింహాద్రి (9) శ్రీమతి బొండా కనకమహాలక్ష్మి భర్త (లేట్) బొండా సింహాచలం (10) శ్రీమతి చిక్కాల అప్పడమ్మ భర్త (లేట్) అప్పలనాయుడు (11) శ్రీ చిక్కాల అప్పారావు అప్పలనాయుడు (12) శ్రీ చిక్కాల అప్పలరాజు తండ్రి అప్పారావు(13) శ్రీ చిక్కాల ఈశ్వరరావు తండ్రి అప్పారావు (14) శ్రీ చిక్కాల కన్నారావు తండ్రి అప్పారావు(15) శ్రీమతి చిక్కాల లక్ష్మి భర్త (లేటు)వెంకట్రావు (16) శ్రీ చిక్కాల రామ సాయి తండ్రి వెంకట్రావు (17) శ్రీ చిక్కాల మహేష్ తండ్రి వెంకట్ రావు (18) శ్రీమతి గొర్లి చెల్లయమ్మ భర్త అప్పారావు (19) శ్రీమతి పిల్లా నూకాలమ్మ భర్త అప్పారావు (20) శ్రీమతి చిక్కాల అచ్చియమ్మ భర్త (లేట్) అప్పారావు (21) శ్రీమతి లోకిరెడ్డి లక్ష్మి భర్త (లేట్)అప్పారావు (22) శ్రీ చిక్కాల శ్రీనివాసరావు తండ్రి అప్పారావు (23) శ్రీ చిక్కాల మంగరాజు తండ్రి అప్పారావు (24) శ్రీ చిక్కాల రాంబాబు తండ్రి అప్పారావు (25) శ్రీ గొర్లి అప్పారావు తండ్రి మల్లయ్య (26) శ్రీ గొర్లి తాతబాబు తండ్రి మల్లయ్య (27) శ్రీ గొర్లి సూరిబాబు తండ్రి మల్లయ్య (28) శ్రీమతి బొండా మహాలక్ష్మి భర్త మల్లు నాయుడు (29) శ్రీమతి చిక్కాల రమణమ్మ భర్త కోటేశ్వరరావు (30) శ్రీమతి చిక్కాల మంగమ్మ భర్త నర్సింగరావు అను వార్లకు పిత్రాజ్యతముగా సంక్రమించినటువంటి వారి అనుభవంలోనే ఉన్నటువంటి నిర్వివాదముగా తలచి క్రింది షెడ్యూల్ ఆస్తిని నా క్లైయింట్ కొనుగోలు చేయదలచి అగ్రిమెంట్ చేయించుకొని యున్నారు. కావున సదరు ఆస్తిపై జనులు / బ్యాంకులు/ సంస్థలు వగైరాలకు ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు యున్న ఎడల ప్రకటన జారీ చేసిన 15 రోజులలోపై చిరునామాలో గల నా క్లైయింట్ గాని క్రింద చిరునామాలో గల నాకు గాని తగు ఆధారాలతో సంప్రదించి అభ్యంతరములను రాతపూర్వకంగా తెలియజేసి తగు రసీదు పొందవలెను. గడువు తేదీలోగా ఎటువంటి అభ్యంతరములు రాని ఎడల సదురు ఆస్తి నిర్వివాదముగా తలచి గడువు తేదీ అనంతరం నా క్లయింట్ పై వార్లతో క్రింది షెడ్యూల్ ఆస్తికి చేసుకునే లావాదేవీలకు బంధింప జాలవని బహిరంగ ప్రకటన ద్వారా యావత్ మంది జనులకు తెలియజేయడం అయినది.

**ఆస్తి షెడ్యూల్** : విశాఖపట్నం జిల్లా పెందుర్తి సబురి, యిలాకా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 96వ వార్డులో చేరియున్న దగ్గువాని పాలెం గ్రామం పెందుర్తి పంచాయతీ (పూర్వపు) సర్వేనెంబర్ 104/4/5/6/7 రులో చేరిన 100 సెంట్లు లేక ఒక ఎకరం కాళీ స్థలం.

**ఆస్తికి హద్దులు : తూర్పు** : దగ్గువానిపాలెం పాత గ్రామం. **దక్షణం** : ఇతరుల భవనం. **పడమర:** నా క్లయింట్ ఇదివరకే కొనుగోలు చేసిన స్థలము. **ఉత్తరం:** రహదారి

సం/- **వాండ్రంగి విశ్వేశ్వరరావు**
M. Com, LLB, (ML), P G Dip in co-op Dip Rual studys,
**న్యాయవాది,**
D. N.2-279, చీమలాపల్లి (గ్రామం), వేపగుంట (పోస్ట్), విశాఖపట్నం-47. Ph. **9989119909**

విశాఖపట్నం, తేదీ 13-08-2024.